రఘునాథపురం మండలం
ఏర్పాటు ఏమాయె..

అధికారంలోకి రాగానే ఏర్పాటుకు కాంగ్రెస్ హామీ
సీఎం, ప్రభుత్వ విప్ నోట రాని మండల ఏర్పాటు ప్రస్తావన

రాజాపేట, జూన్ 7 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజాపేట మండలంలోని రఘునాథపురాన్ని ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ నాయకులు హామీలు గుప్పించారు. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటుతున్నా రఘునాథపురం మండల ఏర్పాటు ఊసేలేకుండా పోయింది. అప్పట్లో ప్రస్తుత ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పొట్టిమర్రి దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపి తన మద్దతు సైతం ప్రకటించారు. యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలంలోని తిర్మాలపురంలో జరిగిన ప్రజాపాలన సభలో సీఎం నోట మండల ఏర్పాటు ప్రస్తావన వస్తుందని ఆశగా ఎదురు చూసిన గ్రామస్తులకు నిరాశే మిగిలింది.

మండల సాధన కోసం 426 రోజుల దీక్ష

రాజాపేట మండలంలోని 6 వేల పైగా జనాబా కల్గిన అతిపెద్ద గ్రామ పంచాయతీ రఘునాథపురం. ఈ గ్రామాన్ని బసంతాపురం, కాల్వపల్లి, దూదివెంకటాపురం, చల్లూరు, చిన్నగౌరయపల్లితో పాటు మరిన్ని గ్రామాలు కలుపుకొని ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయాలని అఖిలపక్ష నాయకులు 426 రోజుల పాటు దీక్ష సైతం కొనసాగించారు. ఈ విషయం అప్పట్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మంత్రుల దృష్టికి సైతం తీసుకెళ్లారు. అయితే వివిధ కారణాలతో ముందడుగు పడలేదు. ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ధనసరి సీతక్క గ్రామం మీదుగా సాగిన పాదయాత్రలో సైతం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే మండలం ఏర్పాటు చేస్తామని హామీ సైతం ఇచ్చారు. కానీ కాంగ్రెస్

రఘునాథపురం గ్రామం

ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర దాటుతున్నా ఆ దిశగా అడుగు ముందుకు పడలేదు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీ ప్రకారం రఘునాథపురాన్ని ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేస్తున్నారు. లేనిచో మళ్లీ నిరసన దీక్షలు కొనసాగిస్తామన్ని హెచ్చరిస్తున్నారు.

పొట్టిమర్రి వద్ద ప్రత్యేక మండల ఏర్పాటు దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య (ఫైల్)

సీఎం నోట మండల ప్రస్తావనే లేదు



మండలంలోని తిర్మాలపు రంలో ప్రజాపాలన సభలో సీఎం, ప్రభుత్వ విప్ నోట రఘునాథపురాన్ని ప్రత్యేక మండల ఏర్పాటు ప్రస్తావనే రాలేదు. ప్రత్యేక మండల ఏర్పాటు చేస్తే సమస్యలు పరిష్కారమై గ్రామాలు ఏంతో అభివృద్ధి చెందుతాయి. స్థానిక ఎమ్మెల్యే ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక మండల ఏర్పాటుకు వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావన తెచ్చి మండల ఏర్పాటుకు కృషి చేయాలి. లేనిచో మళ్లీ పోరాటం ఉధృతం చేస్తాం.

కొండం రాజు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు, రఘునాథపురం తుర్కపల్లి

ప్రత్యేక మండలం ఏర్పాటు చేయాలి

మండల ఏర్పాటు కోసం ఎన్నో రోజులు దీక్షలు చేశాం. ఏంతో మంది ప్రజాప్రతిని ధులకు విన్నవిం చుకున్నాం. ప్రత్యేక మండల ఏర్పాటు పట్టించుకున్న పాపన పోలేదు. ఎన్నికల్లో గ్రామానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులు మండలం ఏర్పాటు చేస్తామని హామీ లు ఇచ్చారు. తీరా అధికారంలోకి వచ్చాక పట్టించుకోవడమే మానేశా రు. ఏడాదిన్నర దాటుతున్నా ప్రత్యేక మండల ఏర్పాటు చేయకపోవడం కాంగ్రెస్ నాయకుల చిత్తశుద్ధికి నిదర్శనం.

రామిండ్ల నరేందర్, రఘునాథపురం, మాజీ సర్పంచ్

కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి

కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి కలెక్టరేట్, జూన్ 7 : ఈనెల 9న కలెక్టరర్ కార్యాలయంలో యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ హనుమంతరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నిర్వహించే ప్రజావాణిలో జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాలకు చెందిన ప్రజలు ఆర్జీలను సమర్పించి పరిష్కరించుకోవాలని సూచించారు.

ఆరాధ్యను అభినందించిన ఉపాధ్యాయులు

ఆత్మకూరు(ఎం), జూన్ 7 : రాయిపల్లిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జట్ట ఆరాధ్య 9వ తరగతి చదువుతుంది. గత సంవత్సరంలో నిర్వహించిన జాతీయ మీన్స్‌కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ కొరకు జరిగిన పరీక్షలో పాల్గొని ఉత్తీర్ణత సాధించి జాతీయ మెరిట్‌స్కాలర్‌షిప్‌కు ఎంపికైంది. శనివారం ఆమెను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్త మహదేవరెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు అభినందించారు.

రాజాపేటలో కాలె భావనకు..

రాజాపేట, జూన్ 7 : మండల కేంద్రంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని కాలె భావన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మెరిట్స్ స్కాలర్షిప్ ఎంపికైన విద్యార్థిని భావనను ఉపాధ్యాయ బృందంతో పాటు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

పేదల సంక్షేమ కోసం ప్రభుత్వం కృషి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, జూన్ 7 : పేదల సంక్షేమ కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్‌లో మున్సిపల్‌లో 203, మండలంలో 475 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేశారు. జిల్లా నాయకులు కళ్లెం రాఘవరెడ్డి, తడక వెంకటేశ్, సామ మధుసూదన్ రెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవకుమార్, పోచంపల్లి బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, మార్కెట్ డైరెక్టర్ సుర్వి వెంకటేష్, లాలయ్య, దానయ్య, అంజిరెడ్డి, నాయకులు అనిరెడ్డి జగన్‌రెడ్డి, అంబరీష్‌రెడ్డి, గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, బండారు ప్రకాష్‌రెడ్డి, గునిగంటి వెంకటేష్, గునిగంటి రమేష్, కాసుల అంజయ్య, ఫకీరు మల్లారెడ్డి, ఫకీరు నర్సిరెడ్డి, చింతల శ్రీశైలం, మక్తాల నరసింహ, మండల స్పెషల్ ఆఫీసర్ రమణి, మండల తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అంజన్‌రెడ్డి, ఎంపీడీవో రాపర్తి భాస్కర్‌గౌడ్, ఎం ఆర్ ఐ వెంకట్‌రెడ్డి, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

బొడ్డు సులోచనకు ఘన నివాళి

బొడ్డు సులోచన చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

వలిగొండ, జూన్7: వెల్వర్తి గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ బొడ్డు సులోచన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం మృతురాలి దశ దిన కర్మలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని మృతురాలి చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ సర్పంచ్ మల్లం శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుతాడి సురేష్, దండబోయిన బాలరాజు, దోసపాటి హరీష్, మోతె మనోహర్, పల్లెపాటి రవికుమార్ పాల్గొన్నారు.

ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

భూదాన్‌పోచంపల్లిలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

భూదాన్‌పోచంపల్లి, జూన్ 7 :పట్టణ కేంద్రంలో ముస్లింలు బక్రీద్ పండుగ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మేకలను కుర్బానీ ఇచ్చి పేద ముస్లింలకు పంచిపెట్టారు. ఒకరికొకరు ఆ లింగనం చే సుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సిరాజ్, ఖుద్బొద్దీన్, ఇర్ఫాన్, అబ్బాస్, జలీల్, జహంగీర్, గౌస్, యాకూబ్, రహమత్, ఆదిల్, ఆజాం, సఫాన్, నూరుద్దీన్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి :ఈద్గాల వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

ఆత్మకూరు(ఎం)లో..

ఆత్మకూరు(ఎం),జూన్7 : బక్రీద్ పర్వదినాన్ని శనివారం మండల కేంద్రంతో పాటు కూరెళ్ల, పల్లెర్ల, కప్రాయపల్లి, కోరటికల్ గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయా గ్రామాలలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈకార్యక్రమంలో అజీమొద్దీన్, కలీల్, యూసుఫ్, అష్జల్, షానూర్, హైమద్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) ఈద్గావద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

అంబులెన్స్ మంజూరుపట్ల హర్షం

భూదాన్‌పోచంపల్లి, జూన్ 7 : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రభుత్వం అంబులెన్స్ మంజూరు చేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశ్ హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు సంభవించినప్పుడు అంబులెన్స్ లేకపోవడంతో ప్రజల పాణాలు గాల్లో కలిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కృషితో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అంబులెన్స్ మంజూరు చేశారని తెలిపారు.

అసమర్ధ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

నల్లగొండ బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం, జూన్ 7: మునుగోడు ప్రజలు పడుతున్న ఇబ్బందులను పట్టించుకోని అసమర్ధ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని నల్లగొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. శనివారం నారాయణపురం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో జరిగిన మండల కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మునుగోడు నియోజకవర్గంలో ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే ప్రజలు గుర్తుకొస్తారని, ఎన్నికలు అయిన మరుక్షణమే ఆయన ప్రజలను మర్చిపోతారని ఎద్దేవా చేశారు. రాజగోపాల్ రెడ్డి ఎన్నికల్లో మద్యాన్ని, డబ్బును విచ్చలవిడిగా పంపిణీ చేసి గెలిచిన తర్వాత బెల్ట్ షాపులను బందు చేయిస్తున్నానని చెప్పడం మూర్ఖత్వమని అన్నారు. అదే విధంగా ఇందిరమ్మ ఇండ్లను అర్హులకు కేటాయించకుండా కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కేటాయించడం సిగ్గుచేటు అన్నారు. బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్, నాయకులు బచ్చనబోయిన దేవేందర్, జక్కలి రాజు, భాస్కర్ నరసింహ, వంగరి రఘు, సూరపల్లి శివాజీ, జక్కర్తి రాజు, ఆత్కూరి రాములు, నందగిరి జగత్ కుమార్, లింగస్వామి పాల్గొన్నారు

ఆర్థికాభివృద్ధేలక్ష్యంగా ఎదగాలి

మాట్లాడుతున్న విశ్వనాథ్

బొమ్మలరామారం,జూన్7: కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలందరు పొదుపు, బడ్జెట్ నిర్వహణ ప్రణాళికల ద్వారా ఆర్థికాభివృద్ధేలక్ష్యంగా సమాజంలో ఆర్థికంగా ఎదగాలని ఎస్ఎస్‌టీసీఎఫ్ఎల్ మండల కో ఆర్డినేటర్ ఎల్లబొయిన విశ్వనాథ్ అన్నారు. శనివారం మండలంలోని చౌదర్‌పల్లి గ్రామపంచాయతీ వద్ద రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరాబ్యాంక్ వారి సౌజన్యంతో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత, మ్యూజిక్, పాటలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరు బ్యాంక్ ఖాతా, జీవిత బీమాను కల్గిఉండాలని అన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్థిక ప్రగతికి బ్యాంక్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్థిక అక్షరాస్యతా కేంద్రం కౌన్సిలర్స్‌లు ఉమామహేశ్వరి, భాను, కళాకారులు విజయ్ బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.

భువనగిరి :ఈద్గాల వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

భువనగిరిలో..

మదీనా మసీదు ఇమామ్ అబ్దుల్ సమద్ ముఫ్తి, మసీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ ఇబ్రహీం అలీ, మహ్మద్ షరీఫ్, మహ్మద్ అలీ పుల్లా, సయ్యద్ సాదిక్, సయ్యద్ అజ్జు, మహ్మద్ జహంగీర్, సయ్యద్ ఏజాస్, మహ్మద్ రసూల్, ఉమర్, సయ్యద్ అబ్బాస్, నదీమ్, అన్వార్, జమీల్, అక్బర్, హైమద్, షేక్ జహంగీర్, వహీద్, మోహిన్, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

గుండాల : ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

భువనగిరి అర్బన్, జూన్ 7: భువనగిరి పట్టణంలో శనివారం ముస్లింలు ఈద్గాల వద్ద బక్రీద్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మత గురువు అల్లా సందేశం ఇచ్చారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లింలు మౌలాన అక్బర్ బాకీ బుల్బుల్, ఖాజా బషీరుద్దీన్, ఎంఏ రహీం, ఇక్బాల్ చౌదరి, ఫరూక్, ఎండీ అవేజ్‌చిస్తీ, ఇల్యాస్, అమీన్ మైమన్, ఖాజా అజీమూద్దీన్, ఎండీ.షరీఫ్, కాజమ్, జాకీర్, పాల్గొన్నారు.

గుండాలలో..

గుండాల, జూన్ 7: మండల వ్యాప్తంగా బక్రీద్ వేడుకలను శనివారం ముస్లింలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆయా గ్రామాల్లోని ఈద్గాల వద్ద ముస్లీంలు ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు ఎండీ.షర్వోద్దీన్, మాజీ జడ్పీ కోఆప్షన్ ఎండీ.ఖలీల్‌లు మాట్లాడుతూ అల్లాహ్ ఆదేశానుసారం ఇబ్రహీం తన కుమారుడైన ఇస్మాయిల్‌ను బలి ఇవ్వడానికి తీసుకువెళ్లె సాంప్రదాయానికి ప్రతీకగా బక్రీద్ వేడుకలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ఈ వేడుకల్లో ముస్లింలు షాబొద్దీన్, అన్వర్, బురాన్,

పీఏసీఎస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ నోముల పరమేశ్వర్‌రెడ్డి

ఎరువులు, విత్తనాల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పరమేశ్వర్‌రెడ్డి

భువనగిరికలెక్టరేట్, జూన్ 7 : పీఏసీఎస్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ నోముల పరమేశ్వర్‌రెడ్డి సూచించారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని అనాజీపురంలో ఎరువులు, విత్తనాల కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని నాణ్యమైన ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసి పంట దిగుబడులు పెంపొందించుకోవాలన్నారు. ఉపాధ్యక్షుడు కేతావత్ మహేందర్‌నాయక్, డైరెక్టర్లు మల్లేశ్, సురేందర్‌రెడ్డి, సురేశ్, శ్రీశైలం, రైతులు, గ్రామస్తులు మల్లేష్ సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

ధూప దీప నైవేద్యాల కోసం పదివేల వితరణ

రాజాపేట, జూన్ 7 :యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం రఘునాథపురంలో కోరిన కోరికలు తీర్చే మహిమాన్వితమైన శ్రీదేవి,భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని శనివారం ద్వాదశి పర్వదినాన్ని పునస్కరించుకొని రఘునాథపురం గుజ్జా రామచంద్రం, కవిత దంపతులు స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీమాన్ సౌమిత్రి రఘునాథ చార్యులు వారికి వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు శ్రీస్వామి వారి శాశ్వత ధూప దీప నైవేద్యం నిమిత్తం ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా రూ. 10,116లను ఆలయంలో స్వామివారికి సమర్పణ చేసి అనంతరం ఆలయ వైస్ చైర్మన్ శ్రీ రాచకొండ స్వామికి అందజేశారు. ఈ సందర్భంగా రామచంద్రం కవిత దంపతులను, ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి, ఆలయ కమిటీ సభ్యులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి అభినందించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

తిరుమల కెళ్లి తిరిగి రాలే...

మూడేండ్ల నుంచి కుటుంబ సభ్యుల ఎదురుచూపు

రాజాపేట, జూన్ 7 : మూడేండ్ల క్రితం ఊరంతా కలిసి తిరుమల తిరుపతి దేవస్థానానికి వెళ్లారు. దైవ దర్శనం చేసుకొని తిరిగి వస్తున్న క్రమంలో తప్పిపోయాడు. అప్పట్లో తప్పిపోయిన వ్యక్తి తిరిగి వస్తాడని ఇప్పటివరకు కుటుంబ సభ్యులు ఎదురుచూస్తూనే ఉన్నారు. రాజాపేట మండలంలోని పుట్టే గూడెం గ్రామస్తులంతా ప్రతి ఏటా ఎండాకాలంలో తమ ఆరాధ్య దైవంగా భావించే తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. ఆ గ్రామానికి చెందిన ముడావత్ రాంజీ(50)గ్రామస్తులతో కలిసి తిరుమల తిరుపతి దేవస్థానానికి బయలుదేరి వెళ్ళాడు. దైవ దర్శనం చేసుకొని ట్రైన్ లో తిరిగి వస్తున్న క్రమంలో చీరాల రైల్వే స్టేషన్‌లో తప్పిపోయాడు. అప్పటినుంచి పలుమార్లు వెతికినాని ఆచూకీ లభ్యం కాలేదు. అక్కడి పోలీసులకు సైతం ఫిర్యాదు చేయగా ఫలితం దక్కలేదు. మూడేండ్ల క్రితం తప్పిపోయిన తన భర్త రాంజీ తిరిగి వస్తాడని భార్య, అతని కుటుంబ సభ్యులు ఇప్పటికీ ఎదురు చూస్తున్నారు.

విద్యార్థుల నమోదు కోసం ఇంటింటి ప్రచారం

కూరెళ్లలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు

ఆత్మకూరు(ఎం), జూన్ 7: బడిబాట కార్యక్రమంలో భాగంగా కూరెళ్లలో శనివారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. పాఠశాల హెచ్ఎం రమేశ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని గ్రామంలోని పిల్లలందరిని బడిలో చేర్పించడానికి కృషి చేయాలన్నారు. మౌనిక, ఆనంద్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FINANCE
★Project Finance... MSME, CGTSME, Seed Funding, Private Equity, Venture Capital, Laisoning Services @ KPHB. 7032631468.
NT-350515-All

PLOT FOR SALE
★సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

WANTED
★AN Infra DVLP సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్స్ కావలెను. యాదాద్రి సమీపంలో వెంచర్లకు @ రాక్‌టౌన్ కాలనీ, అలకాపురి, L.B.Nagar, హైదరాబాద్. సంప్ర: 9989747788.
NT-325337-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777625, 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | చౌటుప్పల్: 9182777638